


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి



శనివారం 13 సెప్టెంబర్ 2025 7 పేజీలు


# సాదా బైనామాలకు సై...



- 13 సంవత్సరాల తర్వాత సమస్యకు ముగింపు
- పట్టా మార్పు సుగమం
- రైతులకు భూమిపై పూర్తి హక్కు



సూర్య వేల్పూర్

గత 13 సంవత్సరాలుగా సాదా బైనమాల ద్వారా భూములు కొనుగోలు చేసిన రైతులకు చివరికి రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది . 2014 నుండి కొనుగోలు చేసిన ప్రభుత్వ భూములు అసైన్డ్ భూములు తదితర భూములకు పట్టా మార్పిడి చేసుకోవడానికి మార్గం సుగుమమయింది. రాష్ట్రంలోని రైతులు పట్టణాల్లో కాకుండా పల్లెటూర్లలో కేవలం నమ్మకాల మీదనే అసైన్డ్ భూములు ప్రభుత్వ భూములు కొనుగోలు చేసిన రైతులు రోజులు బిక్కుబిక్కుమంటూ భూములను కాపాడుకుంటూ వస్తున్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి అని కొత్త చట్టాన్ని ఏర్పాటు చేసి అందులో కొన్ని మార్పులను చేసినప్పటికిని చివరికి సాదా బైనామాల సంగతి పక్కన పెట్టింది. అయితే ప్రభుత్వంపై రైతుల నుండి ఒత్తిడి పెరగడంతో సాదాబై నామాలను కూడా మార్పులు చేర్పులు చేసుకోవచ్చని సూచించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

2లో




# కామారెడ్డి సభ వాయిదా

- భారీ వర్షాల నేపథ్యంలో నిర్ణయం

సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ ఈ నెల 15న కామారెడ్డిలో నిర్వహించ తలపెట్టిన బీసీ కృతజ్ఞత సభ వాయిదా పడింది. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సభను వాయిదా వేయాలని అధికార పార్టీ నిర్ణయించింది. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న తరుణంలో బహిరంగ సభ నిర్వహిం చాలని కాంగ్రెస్ పార్టీ తలచింది. ఎక్కడైతే బీసీ డిక్లరేషన్ సభ నిర్వహించారో అక్కడే కృతజ్ఞత సభ నిర్వహించాలని నిర్ణయించింది. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో జరిగిన బహిరంగ సభలో బీసీ డిక్లరేషన్?ను విడుదల చేసింది. అప్పట్లో పార్టీ అగ్ర నేతలతో పాటు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్యను ఆహ్వానించింది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన హస్తం పార్టీ.. బీసీలకు ఇచ్చిన హామీ మేరకు 42 శాతం అమలు (మిగతా 2లో)





### యూరియా కొరతకు
# కేంద్ర ప్రభుత్వమే కారణం

- రాష్ట్ర మంత్రి వాకాటి శ్రీహరి

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

2లో



# వ్యర్థాలను డిస్పోస్ చేయని ఆసుపత్రులపై చర్యలు

- అధికారులను ఆదేశించిన కలెక్టర్
- పడకల్ శివారులో మెడికల్ వేస్టేజీని నిర్వీర్యం చేసే ప్లాంట్ పరిశీలన
- సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ తనిఖీ

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

2లో



# రెండు తొలగింపు- ఒకటి కొనసాగింపు..

## - పనితీరుకు పట్టం కట్టిన ప్రభుత్వం..

## - ఇతర పార్టీల వారిని తొలగించి, అధికార పార్టీ వారిని కొనసాగిస్తున్నారు? ...

**సూర్య- నవీపేట్**

మండలంలో గల మూడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు 2020 ఫిబ్రవరిలో ఎన్నికలు జరిగాయి. ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత ఫిబ్రవరి 15న ప్రాథమిక వ్యవసాయ సహకార పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టాయి. ఈ పాలకవర్గాల పదవీకాలం గత ఫిబ్రవరి తో ముగిసింది. సెక్షన్ 32 (7)(%ఋ%) ప్రకారం వారికి సంబంధించిన పదవి కాలం పూర్తయిన తేదీ నుండి ఆరు నెలల పాటు పొడిగించారు. ఈ పొడిగించిన పదవి కాలం సైతం గత నెల 14 తో ముగిసింది. కొత్త రెవిన్యూ మండలాలు, జిల్లాల ప్రకారం పిఏసిఎస్ఎస్ మరియు డిసిసిబి ల పునర్వ్యవస్థీకరణ పెండింగ్ లో ఉన్నందున వాటికి ఎన్నికలు నిర్వహించడం సాధ్యపడదు. నవీపేట్ కో-ఆపరేటివ్ బ్యాంకు పరిధిలో నవీపేట్ మండలం నవీపేట్, నాగేపూర్, బినోల. రెంజల్ మండలం రెంజల్, నీల. ఎడపల్లి మండలం జానకంపేట్. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కొనసాగుతుండగా ఇందులో నుండి నాగేపూర్, జానకంపేట పాలకవర్గాల పదవీ కాలాన్ని పొడిగిస్తూ. పాలకవర్గాల పనితీరుకు పట్టం కడుతూ రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. మిగతా నవీపేట్, బినోల, రెంజల్, నీల సంఘాలు సొసైటీ వ్యవహారాలను నిర్వహించడానికి సరైనవి కావని భావించి తొలగించడంతో. అసంపూర్తిగా పనిచేస్తూ అనర్హతకు గురయ్యాయి. ఇలాంటి సందర్భంలో సహకార సంఘాల రిజిస్ట్రార్ చట్టంలోని సెక్షన్ 32 (7)(%ఋ%) ప్రకారం సహకార సంఘాల వ్యవహారాలను నిర్వహించ డానికి ఇన్చార్జులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. నూతనం గా నియ మించబడిన ఇన్చార్జులు పాలకవర్గాల యొక్క అన్ని విధులను నిర్వర్తించాలి. ఆ చట్టంలోని నిబంధనలు, నియమాలు మరియు ఉప చట్టంలో పేర్కొన్న విధంగా సమాజ ప్రయోజనాల కోసం అన్ని కార్యకలాపాలను నిర్వహించాలని తెలం గాణ సహకార సహకార సంఘాల రిజిస్ట్రార్ కమిషనర్ ఆదేశిం చారు. నవీపేట్ మండలంలో రైతులకు సేవలందిస్తూ లాభాలలో కొనసాగు తున్న నాగేపూర్ సంఘం పదవీ కాలాన్ని మాత్రమే పొడిగించారు. యూరియా గోల్ మాల్, గోనెసంచుల దొంగతనం, ఆడిట్ అభ్యంతరాలు, సంఘాలను లాభాల బాటలో నడపకపోవడం, అక్రమాలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు ఉండడంతో. నవీపేట్, బినోల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గాలను




తొలగించారు. సహకార సంఘాలను అభివృద్ధి పథంలో నడిపించడంలో విఫలమై సక్రమంగా విధులు నిర్వహించని పాలకవర్గాలు ఎందుకనే ఆలోచనతో ప్రభుత్వం తొలగించినట్లు తెలుస్తోంది. నవీపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి ఇన్చార్జిగా రమావతి అసిస్టెంట్ రిజిస్ట్రార్, బినోల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి అనుపాల రవీందర్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ లను నియమించారు. మండలంలో రెండు సంఘాల పాలకవర్గాలను తొలగించి, ఒక సంఘం పాలకవర్గాన్ని కొనసాగిస్తున్నారు.

**అధికార పార్టీకి అనుకూలంగా ఉన్నవారిని కొనసాగిస్తున్నారు?...**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు సంబంధించి బిఆర్ఎస్ పార్టీ నుండి ఎన్నికైన వారిని తొలగించి, అధికార పార్టీకి అనుకూల ంగా ఉన్న వారిని కొనసాగిస్తున్నారని ఆరోపి స్తున్నారు. పదవి కాలం ముగిసిన ఎన్నికలను నిర్వహించకుండా అధికార పార్టీకి అనుకూలంగా ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులకు కొనసాగింపు ఉత్తర్వులు అందజేసి. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులను తొలగించడం ఏంటని. కొనసాగిస్తే అందరిని కొనసాగించాలని లేదంటే అందరిని తొలగించి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వానికి సూచిస్తున్నారు.

# సాదా బైనామాలకు సై....

*(మొదటి పేజి తరువాయి)*

అయితే ఈ సాదా బైనామా ద్వారా కొనుగోలు చేసిన వ్యక్తులు విక్రయించిన వారి వద్ద నుండి చేసుకోవడానికి ఎలాంటి మార్గం లేకపోవడంతో కొంతమందికి పాత పట్టేదారు కె పాస్బుక్కులు అందడంతో కొనుగోలు చేసిన వ్యక్తులు తీవ్ర ఆందోళనకు లోనయ్యారు. కొనుగోలు చేసిన కొంతమంది వ్యక్తులు ధరణి పోర్టల్ సమయంలో చురుగ్గా వ్యవహరించి అట్టి భూములను పాత పట్టేదారులకే మార్పిడి కాకుండా ఆ సమయం లోనే దరఖాస్తులు చేయడంతో కొంతమందికి ఈ ముప్పు తప్పింది. కానీ కొంతమందికి ఈ సమస్య పెనుభూతమై కూర్చుంది .ఇప్పుడు సాదాబైనా ముల ద్వారా కొనుగోలు చేశామని రైతులు దర ఖాస్తు చేయడంతో 30% రైతులు పాత పట్టే దారుపైనే ఉండడంతో ఆందోళనకు గురవు తున్నారు. అయితే ఇట్టి భూములను తిరిగి చేసు కోవడానికి వారి వారసులు సంతకాలు చేయ డానికి వెనుకంజ వేస్తున్నప్పుడు ప్రభుత్వం ఎలాం టి చర్యలు తీసుకుంటుందో అని ఆవేదన గురవు తున్నారు. అయితే అధికారులు క్షేత్రస్థా యిలో పరిశీలన చేసి భూమిలో ఎన్ని సంవత్స రాలు కబ్జాలో ఉన్న రో విషయాన్ని గ్రామ ప్రజల వద్ద వాంగ్మూలం తీసుకొని పట్టా చేయాల్సిన అవ సరం ఎంతైనా ఉంది. అయితే జిపిఓ వ్యవ స్థను ప్రవేశపెట్టి ఇట్టి భూములను మళ్లీ క్షేత్రస్థా యిలో పరిశీలన చేసి అధికారులకు నివేదిక సమర్పించి చేస్తారనేది వినపడుతున్న విషయం .అయితే జి పి ఓ లు ఎలాంటి కొర్రీలు లేకుండా నిక్కచిక వ్యవహరించి రైతులకు లబ్ధి చేకూరే విధంగా ఉండాలని పలువురుఅభిప్రాయ పడుతు న్నారు. అయితే ఇప్పుడు ఒక చిన్న సమస్య ఎదురవు తుందనేది సందేహం కలుగు తుంది. అమ్మకాలు చేసిన వ్యక్తి గ్రామాలను విడిచి వెళ్లడం లేదా మరణించడం లాంటివి జరగడం వల్ల ఇప్పుడు కొనుగోలు చేసిన వ్యక్తి పట్టా మార్పిడి చేసుకున్నట్లయితే దానికి పూర్తి స్థాయిలో భవిష్యత్తులో ఎలాంటి అవరోధాలు రాకుండా చేయాల్సిన అవసరం ఉంది .అసైన్డ్ భూములను వ్యక్తులకు అసైన్ చేసిన పిదప కొం తమంది ఆర్థిక కారణాలవల్ల అమ్మకాలు చేయ డం జరిగింది. 2014 సంవత్సర్నానికి ముందు ఇట్టి భూములను అమ్మకాలు కొనుగోలు చేసి పట్టా మార్పులు కూడా చేయడంతో ఎలాంటి సమస్యలు తలెత్తలేదు. కానీ ఇప్పుడు ఇట్టి భూ ములను కొనుగోలు చేసిన వ్యక్తులకు మళ్లీ తిరిగి అసైన్డ్ చేస్తారా లేదా పట్టా మార్పిడి చేస్తారా అనేది ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేయ డం లేదు .గతంలో భూములు అసైన్డ్ ద్వారా తీసుకున్న వ్యక్తులు ఇప్పుడు భూముల రేట్లు పెరగడంతో ప్రస్తుత కొనుగోలుదారునికి సంత కాలు చేయడానికి నిరాకరిస్తారనేది వాదన. కానీ ఏది ఏమైనా రైతులకు మేలు చేసే విధంగా వ్యవ హరించి ఎలాంటి అవరోధాలకు తావివ్వకుండా ఇట్టి భూములను కొనుగోలు చేసిన వ్యక్తులకు పట్టా చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వ కారణమని తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక శాఖ క్రీడలు, యువజన సర్వీసెస్ శాఖ మంత్రి వాకటి శ్రీహరి అన్నారు. నగరంలోని బైపాస్ లో గల నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్రమంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడారు. రాష్ట్రానికి సరి పడంత యూరియా పంపకుండా కేంద్రం ద్రోహం చేస్తుందని, దీంతో తెలంగాణ రాష్ట్ర రైతుల అవస్థలు పడుతున్నారని, ఇప్పటివరకు రైతులకు యూరియా సరిపడినంత పంపిణీ చేశామని, ఈ వర్షాకాలంలో పంటలు ఎక్కువగా పండి స్తున్న తరుణంలో యూరియా ఎక్కువ అవసరం ఉన్నందున కొంత ఇబ్బంది కలిగినప్పటికీ, రైతులు కొంతమంది స్టాక్ ఉంచుకోవడంతో ఇతర రైతులకు దొరకడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని సిఎం రేవంత్ రెడ్డి కలిసి ప్రతి సంక్షేమ పథకాలపై, నిధులపై, యూరియా సరఫరా పై మాట్లాడడం జరిగిందని అన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్గా చూస్తు న్నారని, సీఎం రేవంత్ రెడ్డి సర్కారు దీనికి అనుకూలంగా పనిచేస్తుందని, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ నిర్వహించేందుకు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించి స్థానిక సంస్థ ఎన్నికలకు వెళ్లాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అసెం బ్లీలో తీర్మానం చేసి రాష్ట్ర గవర్నర్ పంపించమని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి, బీసీ లను రాజకీయంగా ఎదిగే విధంగా అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ మీడియా సమావేశంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి, ఎమ్మెల్సీ వెంకట్, భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు, డైరీ ఫాం కార్పొరేషన్ చైర్మన్ అమిత్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, ఏఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి సభ వాయిదా

*(మొదటి పేజి తరువాయి)*

కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపంచింది. అది ప్రస్తుతం రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రిజర్వేషన్లపై పరిమితి ఎత్తివేస్తూ, బీసీలకు 42 శాతం కోటా పెంచుతూ జీవో జారీ చేసింది. వెనుకబడిన వర్గాలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నందుకు గాను భారీ బహిరంగ సభ నిర్వహించాలని అధికార పార్టీ నిర్ణయించింది. ఈ నెల 15న కామారెడ్డిలో బీసీ కృతజ్ఞత సభ నిర్వహించాలని ముహూర్తం ఖరారు చేసింది. ఈ సభకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే. రాహుల్‌గాంధీ. ప్రియాంకగాంధీతో పాటు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను ఆహ్వానించారు. ఇప్పటికే ఏర్పాట్లు కూడా ప్రారంభమ య్యాయి. పలువురు మంత్రులు కూడాఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. అయితే, సభకు గడువు సమీపిస్తున్న తరుణంలో వాతావరణం ప్రతికూలంగా మారింది. ఇప్పటికే భారీ వర్షాలు కురుస్తుండగా, మరో నాలుగైదు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సభను వాయిదా వేయాలని నిర్ణయించింది. మళ్లీ ఎప్పుడు నిర్వహించేది త్వరలోనే నిర్ణయించనుంది.

# వ్యర్థాలను డిస్పోస్ చేయని ఆసుపత్రులపై చర్యలు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఆసుపత్రుల వ్యర్థాలను నిబంధనలకు అనుగుణంగా సరైన విధానంలో డిస్పోస్ చేయని హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. జక్రాన్ పల్లి మండలం పడకల్ గ్రామ శివారులో శ్రీ మెడికేర్ సర్వీసెస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెడికల్ వేస్టేజీని నిర్వీర్యం చేసే ప్లాంట్ ను కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. ప్రతి రోజు ఎన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల నుండి వ్యర్థాలను సేకరిస్తున్నారు. వాటిని ఎలా నిర్వీర్యం చేస్తున్నారు అని వివరాలు అడిగి తెలుసుకుని రికార్డులను తనిఖీ చేశారు. జిల్లాలో 900 వరకు ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు కొనసాగుతుండగా, సగానికి పైగా ఆసుపత్రుల నుండి వ్యర్థాలను సేకరించడం లేదని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రుల వ్యర్థాలను హాస్పిటల్స్ నుండి ఏజెన్సీ వారు ప్రతిరోజూ సేకరిస్తూ ఈ ప్లాంట్ లో నిర్వీర్యం చేయాల్సి ఉండగా, ఈ ప్రక్రియ పూర్తి స్థాయిలో ఎందుకు నిర్వహించడం లేదని నిలదీశారు. కాంట్రాక్ట్ ఏజెన్సీకి వ్యర్థాలు అందించని ఆసుపత్రులకు నోటీసులు జారీ చేయాలని, అయిన ప్పటికీ మెడికల్ వేస్టేజీ విషయంలో నిబంధనలు అమలు చేయకపోతే అలాంటి ఆసుపత్రుల అనుమతులను రద్దు చేయాలని కలెక్టర్ డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీని ఆదేశించారు. అదేవిధంగా ఒప్పంద సేవలు కలిగి ఉన్న జిల్లాలోని అన్ని ఆసుపత్రుల నుండి వ్యర్థాలను కాంట్రాక్ట్ ఏజెన్సీ ప్రతిరోజు సేకరించేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని, ఒకవేళ వ్యర్థాల సేకరణలో నిర్లక్ష్యంగా వ్యవరిస్తే ఏజెన్సీని రద్దు చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. వ్యర్థాలను నిర్వీర్యం చేసే పనులలో పాల్గొంటున్న సిబ్బంది ఆరోగ్య పరిర క్షణ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, వారు అనారోగ్యాల బారిన పడకుండా తగిన టీకాలు ఇప్పించాలని ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. ఏజెన్సీ పనితీరును క్రమం తప్పకుండా పర్యవేక్షణ జరపాలని కాలుష్య నియంత్రణ మండలి ఏ.ఈ మానసను ఆదేశించారు.

**సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ తనిఖీ చేసిన కలెక్టర్..**

కాగా, నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గంగాస్తాన్ ఫేజ్-1 లో గల సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ (సి.డీ.ఎస్)ను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సి.డీ.ఎస్ లో రికార్డులలో పొందుపరచిన దానికి అనుగుణంగానే ఔషధ నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. ఔషధాలను ఎక్కడి నుండి సమకూరుస్తారు, సి.డీ.ఎస్ ద్వారా వివిధ పీ.హెచ్.సిలకు వాటిని ఎలా చేరవేస్తారు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇండెంట్ వచ్చిన వెంటనే తాత్సారం చేయకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఔషధాలు పంపించాలని, ప్రస్తుత వర్షాకాల ంలో సీజనల్ వ్యాధులు ప్రబలె ప్రమాదం ఉన్నందున అన్ని రకాల ఔష ధాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఫార్మసిస్ట్ గంగాధర్ ను ఆదేశించారు.

# అసెంబ్లీ సహాయ కార్యదర్శి బేతి వీరారెడ్డిని సన్మానించిన మాజీ జడ్పిటిసి

**సూర్య,నాగిరెడ్డిపేట్**

తెలంగాణ అసెంబ్లీ సహాయ కార్యదర్శిగా పదవి బాధ్యతలు చేపట్టిన బేతి వీరారెడ్డిని హైదరాబాదులోని అసెంబ్లీ చాంబర్లో స్థానిక మాజీ జెడ్పిటిసి ఉమన్నగారి మనోహర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ వీరారెడ్డి ఎంతో



కష్టపడి పని చేసే వ్యక్తి అని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి అసెంబ్లీ సహాయ కార్యదర్శిగా పదవి బాధ్యతలు కట్టబెట్టినందుకు సంతోషంగా ఉందన్నారు.

# విద్యార్థులు దేశం గర్వించేలా నిర్మాణం అవ్వాలి రాష్ట్రస్థాయి గణిత సాంస్కృతిక విజ్ఞానం మేళా

- డాక్టర్ పైడి ఎల్లారెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణ కేంద్రంలోని శిశు మందిర్ పాఠశాలలో రాష్ట్ర స్థాయి గణిత,సాంస్కృతిక విజ్ఞాన మేళా శుక్రవారం ప్రారంభమైంది. రాష్ట్ర స్థాయి గణిత సాంస్కృతిక విజ్ఞాన మేళాను ప్రముఖ శాస్త్రవేత్త డా.పైడి ఎల్లారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా.పైడి ఎల్లారెడ్డి మాట్లాడుతూ సాంస్కృతిక విలువలతో కూడిన సైన్స్ పట్ల విద్యార్థులు మక్కువ పెంచుకొని,పరిశోధనలు చేసి దేశం గర్వించేలా నిర్మాణమవ్వాలన్నారు. భారతదేశ సాంస్కృతిక పునర్వైభవం సృశించేలా ఎంతో మంది విద్యార్థులు తమతమ విజ్ఞానంతో నూతన పోకడలు సృష్టించాలని ఆకాంక్షించారు. జిల్లా సైన్స్ అధికారి సిద్ధరామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి విజ్ఞాన మేళాకు కామారెడ్డి కేంద్రం కావడం గర్వంగా ఉందని సరస్వతీ విద్యా



పీఠంలో చదువుకోవడం విద్యార్థుల అదృష్టంగా భావించాలని, ఆ విలువలతో చదువుకొని పేద కుటుంబం నుంచి ఎదిగిన శాస్త్రవేత్త ఎల్లారెడ్డియే ఆదర్శమన్నారు. ముఖ్య వక్త గా విచ్చేసిన భౌతికశాస్త్రం రిటైర్డ్ ప్రొఫెసర్, సరస్వతీ విద్యా పీఠం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీ కాశీ విశ్వేశ్వర్ రావు మాట్లాడుతూ ప్రపంచానిక్కి నబిక్ష పెట్టిన నలంద, తక్షశిల విద్యాలయాలే భారతదేశ ఔన్నత్యాన్ని తెలియజేసాయన్నారు. 19వ శతాబ్దంలోనే గొప్ప శాస్త్రవేత్తలు రూపొందడానికి భారతీయ విద్యా విజ్ఞానమే ఆదర్శమని గుర్తు చేసారు. విద్యార్థులు సైతం నూతన విద్యా విధానంలో తమ వైజ్ఞానిక పంథాలో ఆలోచనలు చేసి ఎవ్వరికీ తీసిపోకుండా ప్రముఖమైన శాస్త్రవేత్తలుగా ఎదగాలని అన్నారు. కామారెడ్డి లో మూడు రోజుల పాటు 12,13,14 తేదీల్లో నిర్వహించే ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచి విద్యార్థులు పాల్గొని సృజనాత్మకత తో కూడిన ప్రాజెక్ట్ లను ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన గణిత,సాంస్కృతిక ప్రాజెక్టులు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖులు డా.శ్యామ్ సుందర్ రావు,కృష్ణమాచార్య, వెంకటమ్మ,బొద్దు శంకర్, హరిస్మరణ్ రెడ్డి, రాజారెడ్డి, రంజిత్ మోహన్, రవినాథ్ ,ప్రతాప్ గౌడ్,వి.టి లాల్, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రధానాచార్యులు, ఆచార్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

**సూర్య మోర్తాడ్**



నిజామాబాద్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన గాండ్ల రాజశేఖర్ ను మోర్తాడ్ బాలికల ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం ఉన్నత పాఠశాల లో ఫిజిక్స్ గణితంకు సంబంధించిన మూడు మండలాల ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం జరిగింది. భోజన విరామ సమయంలో జిల్లా స్థాయిలో ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయునిగ సన్మానం పొందిన ఎర్గట్ల ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు సైన్స్ రిసోర్స్ పర్సన్ రాజశేఖర్ ను ఉపాధ్యాయులు సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్,కార్యదర్శి రవీందర్ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళా సంఘానికి ప్రొసిడింగ్ అందజేత


**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం పచ్చల నాడు కూడా గ్రామంలో దుర్గాదేవి మహిళా సంఘానికి నాలుగు లక్ష ల రూపాయల విలువైన ప్రొసీడింగ్ కాంగ్రెస్ నాయకులు సంఘానికి అందజేశారు. ఇందులో భాగంగా దుర్గాదేవి సంఘం వారు గతంలో టాయిలెట్స్ బోర్వెల్ కావాలని సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డిని అడగదంతో ఆయన వెంటనే స్పందించి వారికి పనుల మంజూరు చేస్తూ ఉత్తర్వులు అందజేశారు. అడిగిన వెంటనే మాకు నిధులను మంజూరు చేసిన కాంగ్రెస్ నాయకులకు మహిళా సంఘాల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఏపిఎం మాణిక్యం, సిసి రాజమణి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గుడాల మోహన్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు టక్కరి గంగాధర్, కాంగ్రెస్ నాయకులు నెర్రూ,కుర్మ రాజేందర్, జెల్లా భూమన్న, జాబిరి రమేష్, ఆది చిన్న ముత్తన్న, సాయిరాం, భోజన్న, గడ్డల నరసయ్య, మహిళా సంఘం వివో లు మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మండల స్థాయి క్విజ్ పోటీలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలంలో ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి క్విజ్ పోటీలను రిసోర్స్ సెంటర్లో నిర్వహించడం జరిగిందని ప్రధానోపాధ్యాయుదు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల నుండి ఎస్ ప్రభు కుమార్ జెడ్ పి మోతే ,ప్రాథమిక పాఠశాల నుండి ఏ లిప్సిక పడగల్ పాఠశాలల విద్యార్థులు బహుమతులు సాధించారని అన్నారు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మకత పెంచడానికి ఇక ఈ క్విజ్ కార్యక్రమం ఎంతో ఉపయోగం ఉంటుందని దీనిని ప్రతి పాఠశాలలు ఉపయోగించుకోని పిల్లలలో ప్రతిభను పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలుగా సయ్యద్ బాసిద్, సునీల్ కుమార్ మోతే పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్య గణేష్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అటల్ టింకరింగ్ ల్యాబ్ ను సందర్శించిన యునిసెఫ్ బృందం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని అటల్ టింకరింగ్ ల్యాబ్ ను శుక్రవారం యునిసెఫ్ మరియు విజ్ఞాన్ ఆశ్రమ్ బృంద సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా ల్యాబ్ ల పనితీరు, ఉపాధ్యాయులు విద్యార్థుల వినియోగంపై అధ్యయనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనాథ్, జిల్లా సైన్స్ అధికారి సిద్దిరాంరెడ్డి, ఉపాధ్యాయులు తమ్మల రాజు, సరిత, యునిసెఫ్ కన్సల్టెంట్ ఉదయ,ధవన్,సుష్మిత,విజ్ఞాన్ ఆశ్రమ్ ప్రతినిధి పవన్ విద్యార్థులున్నారు

## జీవశాస్త్ర బోధనపై ఉపాధ్యాయులకు శిక్షణ

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని పెద్దమల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జీవశాస్త్రం సబ్జెక్టు పైన బిక్కనూర్,బీబీపేట్,దోమకొండ మండలాలలో పనిచేస్తున్న జీవశాస్త్ర ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ప్రసూన దేవి మాట్లాడుతూ బయో సైన్స్ పై విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధన ఉండాలని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు బోధించాలని సూచించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు బయో సైన్స్ బోధనపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ స్రవంతి, మూడు మండలాల సైన్స్ ఉపాధ్యాయులు,సిఆర్ పి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నివారణకు సహకరించాలి

**సూర్య- బిక్కనూర్**




బాల్య వివాహాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, సాధన స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ గిరిజ చెప్పారు. మండల కేంద్ర శివారులోని దక్షిణ కాశీగా పిలవబడే శ్రీసిద్దిరామేశ్వర ఆలయ ప్రాంగణంలో సాధన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం బాల్య వివాహాలను నివారిస్తామని ఆలయ సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆలయ ఆవరణ నుండి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి పద్మ శ్రీధర్,ఆలయ ప్రధాన అర్చకుడు కొడకండ్ల రామగిరి శర్మ, అర్చకులు సిద్ధగిరి శర్మ, రాజేశ్వర్ శర్మ, సిద్దేశ్వర్, సిబ్బంది నారాయణ, సత్యనారాయణ, తమ్మలి వెంకటేశం, సాధన సంస్థ అకౌంటెంట్ అనూష, సభ్యులు జ్యోతి, సంధ్యారాణి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు

**సూర్య రాజంపేట**



కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డిలో శుక్రవారం ఉదయం యూరియా కోసం రైతులు రోడ్డెక్కారు. ఎరువుల లభ్యత లేకపోవడంతో ఆగ్రహించిన రైతులు రోడ్డెక్కి ఆందోళన వ్యక్తం చేశారు. యూరియా అందుబాటులో లేకపోతే పంటలు దెబ్బతింటాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఎరువులు సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆదివారం ఎల్లారెడ్డి లో మెగా రక్తదాన శిబిరం...!

- తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం..!

**సూర్య ఎల్లారెడ్డి**

తలసేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం




ఈ నెల 14 వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటల నుండి మైనారిటీ ఫంక్షన్ హాల్ లో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని మైనారిటీ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు శుక్రవారం నిర్వాహకులు తెలిపారు వారు మాట్లాడుతూ ఈ వ్యాధి కలిగిన పిల్లలకు ప్రతి 15 రోజులకు ఒకసారి రక్తాన్ని జీవితాంతం అందించవలసి ఉంటుంది.ఈ వ్యాధి కలిగిన చిన్నారులు తెలంగాణ రాష్ట్రంలో 10 వేల మందికి పైగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 250 మందికి పైగా ఉన్నారు.ఈ చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి నిర్వహిస్తున్న ఈ మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడాలని కోరారు.రక్తదానం చేయాలనుకున్న వారు ఈ క్రింది మొబైల్ నెంబర్లకు సంప్రదించగలరని పేర్కొన్నారు. 9440288473, 9989861432, 9440563755,9951800737,9441071251.

## రైతులు కెపాసిటర్లను బిగించుకోవాలి

**సూర్య- బిక్కనూర్**



రైతులు తమ పంట పొలాల వద్ద బోరు మోటార్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని, సిజిఆర్ఎఫ్ చైర్మన్ ఎరుకల నారాయణ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో డివిజన్ స్థాయి విద్యుత్ సమస్యల పరిష్కార సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉంటారని, వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్ లో ఏవైనా సమస్యలు ఉంటే స్థానిక విద్యుత్ అధికారులకు తెలుపాలన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ సమస్యలపై రైతులు వినియోగదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు నలంద రామకృష్ణ, లకావత్ కిషన్, మద్రిపల్లి రాజాగౌడ్, స్థానిక ఏ.ఈ సంకీర్త్, శ్రీకాంత్ మాణిక్యం సిబ్బంది వినియోగదారులు ఉన్నారు

## బాల్యవివాహాల నిర్మూలన ప్రతిజ్ఞ

**సూర్య రాజంపేట**



మాచారెడ్డి మండలంలోని చుక్కపూర్ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో శుక్రవారం సాధన ఎన్జీవో ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. బాల్యవివాహాలు సమాజానికి ముప్పు కాబట్టి ప్రతి ఒక్కరూ వాటిని నివారించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాధన సంస్థ ప్రతినిధులు, కోఆర్డినేటర్ గిరిజ, అకౌంటెంట్ అనుష, ఆలయ చైర్మన్ శనిగరం కమలాకర్ రెడ్డి, ఈవో, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగాజరుపుకుందాం

**సూర్య బాన్సువాడ రూరల్.**

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని,భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని ఘనంగా జరుపుకోవాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు కోణాల గంగారెడ్డి అన్నారు.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బాన్సు వాడ పట్టణంలోని పార్టీ కార్యాలయం లో శుక్రవారం బిజెపి మండల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కొనాల గంగారెడ్డి మాట్లాడుతూ, సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండా ఎగురవేయడం జరుగుతుందని, అదేవిధంగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదినాన్ని ఘనంగా జరుపుకునేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సెప్టెంబర్ 17న ఉదయం అయ్యప్ప



మందిర్‌లో మోదీ పేరు మీద అర్చన కార్యక్రమాన్ని నిర్వహించి, అనంతరం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేస్తున్నామని, యువ జన సంఘ నాయకు లు,యువత ప్రజలు,మోదీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం అయ్యేలా కార్యకర్తలు కృషి చేయాలి అన్నారు. సెప్టెంబర్ 18న 'స్వచ్ఛ భారత్' కార్యక్ర మం కింద బాన్సువాడ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు.సమా వేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనా రాయణ, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్రెడ్డి,శ్రీని వాస్రెడ్డి, రూరల్‌అధ్యక్షులు మజ్జిగశ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి చిరంజీవి శంకర్,పట్టణ ఉపాధ్యక్షు లు గజ్జల మహేష్, గుడుగుడ్ల అనిల్, మాజీ మండల అధ్యక్షులు సాయి బాబా, నాయకులు కొండను గంగారం, సిద్దిబాల రాజ్, అశ్విన్, విశాల్,పాశంభాస్కర్రెడ్డి, నాగరాజ్, సాయి రెడ్డి,దత్తు,లక్ష్మణ్,హనుమాన్లు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## శిథిలమైన డ్రైనేజీలు., గుంతలమయమైన రోడ్లు

**సూర్య బాన్సువాడ రూరల్.**



బాన్సువాడ పట్టణం లో డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి రోడ్లపై గుంతలు పడటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారంటు శుక్రవారం బాన్సువాడ పట్టణ బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్,మున్సిపల్ కమిషనర్లకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు అంజిరెడ్డి మాట్లాడుతూ బాన్సువాడ పట్టణంలోని గౌలి గూడ, ఇస్లాంపురం,సంగమే శ్వర కాలనీ, పాత బాన్సువాడ మొదలగు కాలనీల్లో చిన్నపాటి వర్షం కురిసినా రోడ్లపై మురుగు నీరు చేరి, రోడ్లపై గుంతలు పడటంతో పాటు,రోడ్లు మోరీలను తలపిస్తున్నాయని, రహదారి పై వెళ్లే పాదచారులు, ద్విచక్ర వాహనదారులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. పన్నులు వసూలు చేసే మున్సిప ల్ అధికారులు కాలనీ ల్లోని సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు.ఇప్పటికైనా స్పందించి వెంటనే రోడ్లు,డ్రైనేజీ,ఇతర సమస్యలు పరిష్కరించాలని, బాన్సువాడ నుండి పిట్లం వెళ్లే రహదారి అస్తవ్యస్తంగా తయారైం దని, దీనివిసమై ఆర్ అండ్ బి అధికారులకు గూడ వినతిపత్రం అందజేశామని, అధికారులు వెంటనే స్పందించి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీనియర్ రిపోర్టర్ నారాయణ కుటుంబానికి అండగా ఉంటాం

**-నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి**

**సూర్య ఇందూర్**



డిచ్ పల్లి మండలానికి చెందిన ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ నారాయణ గురువారం ఉదయం స్వగ్రామైన మిట్టపల్లి లో గుండెపోటుతో కన్ను మూశారు. శుక్రవారం అంతక్రియలు జరుగు తాయన్నా విషయం తెలుసుకున్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి శుక్రవారం రోజు సీనియర్ రిపోర్టర్ నారాయణ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీనియర్ రిపోర్టర్ నారాయణ కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంటా డిచ్ పల్లి మండల అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్, మాజీ ఐ సి డి ఎం ఎస్ చైర్మన్ మునిపల్లి సాయ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాగా రెడ్డి పాల్గొన్నారు.

## ఆర్ఓబి నిర్మించి..బిటీ రోడ్డు మరచి

**సూర్య మాక్లూర్**



మండలంలోని అడవి మామిడిపల్లి గ్రామంలో ఆర్ఓబి పనుల నిర్మాణం పూర్తి అవ్వడం జరిగింది.కానీ ఆర్ అండ్ బీ అధికారుల నిర్లక్ష్యం వల్ల బిటీ రోడ్డు నిర్మాణం జరగక వాహనదారులు గుంతల మయంగా మారిన రోడ్డుపై అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇకనైన ఆర్ అండ్ బీ అధికారులు స్పందించి బీటీ రోడ్డు వెయ్యాలని వాహనదారులు కోరుతున్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధర్మారం (బి) లో క్రీడా సామాగ్రి వితరణ

**సూర్య ఇందూర్**



క్రీడాదాత ప్రముఖ పారిశ్రామికవేత్త అభినవ దానకర్త ఏనుగు దయానంద్ రెడ్డి సుమారు 50000 వేల రూపాయల క్రీడా సామాగ్రిని బాల్కొండ నియోజకవర్గ శాసన సభ్యులు మాజీ మంత్రివర్యులు వేముల ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా బాల్కొండ నందు అందజేయగా ,ఈరోజు ధర్మారం పాఠశాల నం దు ప్రధానోపాధ్యాయురాలు సంధ్యానాయకి చేతుల మీదుగా పాఠశాల విద్యార్థులకు అందజేయుట జరిగినది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యా యురాలు మాట్లాడుతూ క్రీడా సామాగ్రిని అందజేసినందుకు ఏనుగు దయానంద రెడ్డి గారికి మరియు క్రీడా సామాగ్రిని నిజామాబాద్ ,కామారెడ్డి జిల్లాలోని ఉన్నత, ప్రభుత్వ పాఠశాలలకు ఇప్పటివరకు 100 పాఠశాలలకు అందించినందుకు దయానంద రెడ్డి కి మరియు ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నందుకు బాల్కొండ ఫిజికల్ డైరెక్టర్ రాజ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో పిడి విద్యాసాగర్ రెడ్డి ,ఉపాధ్యాయులు సునీత, సంధ్యారాణి, హేమలత, రత్నకుమారి, వేణుగోపాల్, ఇస్మాయిల్ ఖాన్, పాల్గొన్నారు.

## ఘనంగా బాల్కొండ మండల స్థాయి టీఎల్‌ఎం మేళా పోటీలు

**సూర్య బాల్కొండ**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిసాన్ నగర్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం మండల స్థాయి టీఎల్ ఎం మేళాను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు తెలుగు, గణితం, ఇంగ్లీషు మరియు పరిసరాల విజ్ఞానం తదితర అంశాలలో బోధన అభ్యాసన సామాగ్రిని ఉపయోగి ంచడం ద్వారా విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించడానికి ఈ టిఎల్ఎం నుండి అత్యుత్తమంగా తయారు చేసిన టాప్ 10 టిఎల్ఎం లను సెలెక్ట్ చేసి జిల్లా స్థాయి టీఎల్ ఎం మేళాకు ఎంపిక చేయడం జరిగిం దని ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్, కాంప్లెక్స్ న్యాయ నిర్ణీతలు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కృష్ణవేణి, వన్నెల గెజిటెడ్ ప్రాదానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి లు న్యాయ నిర్ణయితలుగా వ్యవహరించారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణి

**సూర్య బాల్కొండ**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బాల్కొండ మండల కేంద్రానికి 2258 కొత్త రేషన్ కార్డులు మంజూరయ్యాయి. ఈరోజు బాల్కొండ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు రేషన్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బాల్కొండ పట్టణ అధ్యక్షులు సంజీవ్ గౌడ్ నాయకులు యూనుస్, కుంట సంతోష్ గౌడ్, కుందరం శ్రీనివాస్,గోపు ఉషన్న, విద్యాసాగర్, థోన్ పాల్ సాయన్న, పురుషోత్తం, షేరు, నవీన్ కుమార్, దయాకర్, వినేష్ కుమార్, పిప్పేర అశోక్, మజార్, మెట్టు అశోక్, గోపు చిన్నయ్య తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## డ్రై డే ఫ్రైడే కార్యక్రమం నిర్వాహణ

**సూర్య,బీర్కూర్**



బీర్కూర్ మండల కేంద్రంలో మండల ప్రత్యేక అధికారి అనిల్ ఆధ్వర్యంలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అంటు వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రపరుచుకోవాలని తెలియజేశారు. అనంతరం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ళను పర్యవేక్షించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల పరిషత్ అధికారి మహబూబ్, గ్రామపంచాయతీ కార్యదర్శి గంగారం, అశోక్ తదితరులు ఉన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘమును ఆకస్మిక తనిఖీ

**- జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్**

**సూర్య మాక్లూర్ ఐటమ్**



మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసి ఎస్) ఆకస్మికంగా,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ శుక్రవారం కస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార ఎరువుల సరఫరా పై పరిశీలిం చారు.ఎరువుల విక్రయాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. యూరియా ప్రతి రైతుకి ఎన్ని బస్తాలు,యూరియా ఇచ్చుచున్నారో పరిశీలించి వారి భూమి వివరాలు తనిఖీ చేసినారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ మాట్లాడుతూ ప్రస్తుత పంట వేసిన రైతులకి పంటకు అవసరమైన యూరియా మాత్రమే సరఫరా చేయాలని సూచించారు.ఎవరికైనా ఎక్కువ మొత్తంలో యూరియా బస్తాలు పంపిణీ చేసినట్లయితే, అట్టి సొసైటీ సిబ్బంది పై, వ్యవసాయ శాఖ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని పద్మ,పీఏసీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఎంపీ పై కేసు నమోదు

**సూర్య మోపాల్**

మోపాల్ మండలంలోని తానాకుర్థు గ్రామీణ వైద్యుడు నరేష్ క్లినిక్ ఔషద నియంత్రణ శాఖ అధికారులు దాడి చేశారు. లైసెన్స్ లేకుండా 29 రకాల ఔషదాలను విక్రయిస్తున్నట్లు గుర్తించారు. రూ. 8వేల విలువైన ఔషదాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. తనిఖీల్లో డీఐ శ్రీలత, శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

## సిద్దిరామేశ్వరాలయంలో విద్యుత్ ఉద్యోగుల పూజలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులో ఉన్న దక్షిణ కాశీగా పిలవబడే శ్రీసిద్ధి రామేశ్వర ఆలయాన్ని రాష్ట్ర ఉద్యోగుల బృంద సభ్యులు శుక్రవారం సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు కొడకండ్ల రామగిరి శర్మ విద్యుత్ ఉద్యోగులకు ఆలయ విశిష్టత ను తెలియజేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో విద్యుత్ అధికారులు నారాయణ,రామకృష్ణ,కిషన్, రాజాగౌడ్, సంకీర్త్ ఉన్నారు

## మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో ఆరోగ్య శిబిరం నిర్వహణ

**సూర్య,బీర్కూర్**



మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలల్లో శుక్రవారం ఆరోగ్య శిబిరం నిర్వహించినట్లు డాక్టర్ నాగ గిరిష్ తెలిపారు. ఆరోగ్య సంరక్షణ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలను పిల్లలకు తెలియజేశారు. ఒకరి నుండి ఒకరికి అంటు వ్యాధులు వ్యాపిస్తున్న కారణంగా జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్య పరీక్షలు నిర్వహించి మందులను విద్యార్థులకు అందజేశారు. ఆయన వెంట స్థానిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఇంచార్జి మంత్రులు పర్యటనలు కాదు... ఇందూరు అభివృద్ధి చేయండి

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఈ రోజు ఇందూరు బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ, కామారెడ్డిలో బీసీ సభ పేరుతో మైనార్టీ సభ నిర్వహించడం దురదృష్టకరం. వరద బాధితుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చూపడం ప్రజల పట్ల మీకు ఉన్న శ్రద్ధ ఏంటో ప్రజలకు అర్థం అయింది వరద బాధితులకు కామారెడ్డిలో 11,500 రూపాయలు పంపిణీ చేశారు కానీ దాని కన్న ఎక్కువ నష్ట పోయిన సిరికొండ, దర్పల్లి, భీంగల్, వాడి, నడ్మి తండా, బీరప్ప తండా, కొండూరు, గడ్కోల్, ఒన్నాజిపేట, పెద్ద వల్గోట్, చిన్న వల్గోట్, సాలూర, నవీపేట్, రెంజల్ గ్రామాల్లో ప్రజలు అన్నీ కోల్పోయారు. అక్కడ ఎవరైనా బతికి ఉన్నారా లేదా అనే లెక్కలు కూడా ఏమైనా ఉన్నాయా లేదా ప్రజల బాధలు మీకు అక్కర లేదా మా రూరల్ ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం మరియు మా MLA మాత్రం ఫోటో షూట్లలో మునిగిపోయరు. అతను డాక్టర్ వృత్తి మర్చిపోయి షూట్ లకు టైంకేటాయించడం సిగ్గు చేటు ఇందూరు జిల్లాలో ఎంత నష్టం జరిగిందో ఇక్కడ పర్యటిస్తున్న మంత్రులకు అవగాహన ఉన్నదా? వరద



బాధితులకు హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని మేము కోరినా, జిల్లా యంత్రాంగం స్పందించలేదు. మా పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి MLA ధన్ పాల్ సూర్యనారాయణ జిల్లా IMA డాక్టర్ లతో నేను మాట్లాడి హెల్త్ క్యాంపులు నిర్వహించను కామారెడ్డిలో సభ కోసం మంత్రి సీతక్క కొన్ని రోజులుగా అక్కడే గడుపుతూ అన్ని ఏర్పాట్లు చేస్తుంది కానీ ప్రజల వద్దకు వెళ్లలేదు. బాధితల కు న్యాయం చేయలేదు ఇదే కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి. బీసీల పేరుతో సభ పెట్టి మైనార్టీ ఓట్లు సాదించడమే వారి లక్ష్యం. జిల్లాలో 6 నియోజకవర్గాలకు మీ కాంగ్రెస్ పార్టీ నుంచి బీసీలు ఇంచార్జిగా లేరా? బీసీలను మోసం చేసే రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బహిర్గతం చేయాలి. ఇదే కాకుండా, ముదిరాజ్ బిడ్డ అయిన మంత్రి శ్రీధర్ రావు గారు ఈ రోజు జిల్లా పర్యటనకు వస్తున్నారు. అభివృద్ధి కోసం కాదు ముఖ్యమంత్రి మోప్పు కోసం పర్యటన చేస్తున్నారు. అని మాకు స్పష్టంగా అర్థం అయింది మా డిమాండ్ స్పష్టంగా ఉంది మైనార్టీలను మినహాయించి బలహీన వర్గాలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలి. దీని కోసం కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంది. ఈ నెల 15న కామారెడ్డిలో జరుగుతున్న సభ బీసీలకు సంబంధం లేదు. అది పూర్తిగా మైనార్టీ సభ. అందువల్ల బలహీన వర్గాలు, బీసీ సంఘాలు ఆ సభకు దూరంగా ఉండాలి అ సభ ను బహిష్కరించాలని కోరుతున్నాం మహేష్ కుమార్ గౌడ్ ను సాకుగా చూపి బీసీలను నిండా ముంచుతున్నారు కాంగ్రెస్ బీసీ ల వ్యతిరేకి కాంగ్రెస్ నాయకులు బిజెపి మీద మాట్లాడం మానుకోవాలి లేకపోతే ప్రజలు తగిన బుద్ధి చెప్తారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మీనారాయణ, న్యాలం రాజు, కార్పొరేటర్లు ప్రమోద్, మాస్టర్ శంకర్,మల్లేష్ గుప్తా,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఓం సింగ్, జిల్లా కార్యదర్శి దాంపల్లి జ్యోతి, జిల్లా మీడియా ఇంచార్జి పుట్ట వీరేందర్ జిల్ల కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి,అంబదాస్,నాగరాజ్, హరీష్ రెడ్డి, సందీప్, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉపాధి కూలీలతో ఇసుక మేటలు తొలగింపు

**సూర్య,లింగంపేట్**



ఉపాధి హామీ కూలీలతో ఇసుక మేటలు తీయిస్తున్నట్లు గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్ తెలిపారు. ఆయన లింగంపేట్ మండలంలోని ఎల్లమ్మ తండాను సందర్శించారు. మొన్న కురిసిన వర్షాలకు వరదలు వచ్చి పంట పొలాల్లో ఇసుక మేటలు పెట్టడంతో ఉపాధి హామీ కింద కూలీలు తొలగిస్తున్న ఇసుక మేటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎక్కువమంది కూలీలను పెట్టి వీలైనంతవరకు రైతుల పొలాల్లో పెట్టిన ఇసుక మేటులను పూర్తిగా తొలగించాలని ఉపాధి హామీ సిబ్బందికి ఆదేశించారు. వీరి వెంట ఎంపీడీవో నరేష్,ఎంపీఓ మలహరి,ఏపీవో నరేందర్,ముస్త్యాల పెద్ది రాజు,టెక్నికల్ అసిస్టెంట్లు గణేష్,ప్రసాద్, వినోద్, పంచాయతీ కార్యదర్శి మమత,ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు సాయన్న ఉపాధి కూలీలు ఉన్నారు.

## యూరియా లేక ఇబ్బందులు

**సూర్య- నవీపేట్**



లక్షల రూపాయలు ఖర్చుపెట్టి పంటలను సాగు చేస్తున్న రైతులు యూరియా లేక నష్టపోయే పరిస్థితులు తలెత్తుతున్నాయని సొసైటీ లో యూరియా అందుబాటులో ఉండే విధంగా చూడాలని శుక్రవారం తాహసిల్దార్ వెంకటరమణకు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్ సింగ్ మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు యూరియా సరపర చేయడంలో విఫలమయ్యాయని అన్నారు. మండల కేంద్రంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో యూరియా లేకపోవడంతో పంట దిగుబడి ఎక్కడ తగ్గిపోతుందోనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సహకార సంఘాలలో యూరియాను అందుబాటులో ఉంచి. రైతులకు సరఫరా జరిగే విధంగా చూడాలని కోరారు.

## బాధితుని పరామర్శించిన సునీల్ రెడ్డి

**సూర్య బాల్కొండ/ముప్కాల్**



ముప్కల్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఏలేటి రాములని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి శుక్రవారం పరామర్శించడం జరిగింది. ఇటీవల వీధి కుక్కల బారి నుండి ద్విచక్ర వాహనం పై నుండి కింద పడడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కోమటిరెడ్డి ప్రశాంత్, మల రెడ్డి, డి రవి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పాలవెల్లువ తేవాలి

**- తెలంగాణలో ఏకైక డైరీ కోర్స్ లో ఎంటెక్ ప్రారంభించిన రాష్ట్ర మంత్రి డా..వాకిటి శ్రీహరి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్రంలో ఏకైక డైరీ సైన్స్ కళాశాలలో బీటెక్ కోర్స్ తో పాటు ఎంటెక్ కోర్సును ప్రారంభించిన రాష్ట్ర పశుసంవర్ధక శాఖ పాడి క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి తో కలిసి కామారెడ్డి లోని డైరీ కళాశాల పాత రాజంపేటలోని కామారెడ్డి డైరీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మంత్రి మాట్లాడారు. డైలీ పరిశ్రమకు ఎందరో అభ్యర్థులను అందించిన మహోన్నత చరిత్ర గల కళాశాలగాఅయన అభివర్ణించారు. అనంతరం కామారెడ్డి మండలంలోని పాత రాజంపేటలో కామారెడ్డి డైరీ ని సందర్శించారు. సహకార వ్యవస్థ పటిష్టంగా ఉన్న కామారెడ్డి పరిధిలోని పాడి రైతుల సహకారంతో రాష్ట్రంలో పాలవెళ్ళు తేవాలని ఆయన ఆకాంక్షించారు. డైరీ సరిహద్దులు పటిష్టం చేయాల్సిన అవసరాన్ని గుర్తించి జిల్లా కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్ తో ఫోన్లో మాట్లాడి వెంటనే చర్యలు చేపట్టవలసిందిగా ఆదేశించారు. విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి డైరీ శిధిల వ్యవస్థలో ఉందని వివరించగా డైరీ ని త్వరలో ఆధునికరించాలని ఆకాంక్షించారు. ఆయన వెంట తిరుపతి రెడ్డి,కిష్టారెడ్డి, నరసింహారెడ్డి,డిడి నాగేశ్వరరావు, జిఎం మధుసూదన్,కవిత, ధనరాజ్, లావణ్య,వైష్ణవి,తదితరులు ఆయన వెంట ఉన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల సిబ్బందితోపాటు డైరీ సిబ్బంది ఆయనను ఘనంగా సత్కరించారు.

## తిమ్మాపూర్ చెరువు కట్టను పరిశీలించిన నీటిపారుదల శాఖ అధికారులు

**సూర్య,ఎల్లారెడ్డి**



ఇటీవల కురిసిన వర్షాలకు తెగిపోయిన తిమ్మాపూర్ చెరువు కట్ట మరమ్మతు పనులను రేపటి నుంచి ప్రారంభిస్తామని నీటిపారుదల శాఖ డీఈ వెంకటేశ్వర్లు తెలిపారు. తిమ్మాపూర్ చెరువును స్వచ్ఛందంగా మరమ్మత్తులు చేసుకున్న రైతులతో మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్ట పునరుద్ధరణ పనులను ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. తాత్కాలిక మరమ్మతులకు రూ.9 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. తక్షణ మరమ్మతులు చేసేందుకు గుత్తేదారులకు పనులు అప్పగిస్తున్నట్లు చెప్పారు. ఇసుక బస్తాలతో వరద ఉధృతిని తట్టుకునేలా కట్ట పునరుద్ధరణ పనులు చేపడతామని తెలిపారు. ఆయన వెంట ఏఈ రాజేష్ బాబు, నీటిపారుదల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ హక్కుల కోసం ఆర్డీవోకు వినతిపత్రం సమర్పణ

**- మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ప్యాలాల (కొండం గారి) రాములు.!**

**సూర్యఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల ముదిరాజ్ మహాసభ సంఘం అధ్యక్షుడు ప్యాలాల రాములు ( కొండం గారి) ఆధ్వర్యంలో శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో పార్థ సింహారెడ్డికి వినతిపత్రం సమర్పించి, ముదిరాజ్ వర్గానికి తక్షణ న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం మండల ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు ప్యాలాల రాములు.(కొండం గారి) మాట్లాడుతూ తెలంగాణలో అధిక జనాభా కలిగిన ముదిరాజ్ వర్గం రాజకీయ, ఆర్థిక పరంగా వెనుకబడింది. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం, కాంగ్రెస్ పార్టీ మరియు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం ముదిరాజులను బీసీ–డి నుండి బీసీ–ఏ లోకి మార్చాలి, కానీ జి.ఓ. నెం.15 జారీ అయినప్పటికీ ఇప్పటి వరకు అమలు కాలేదని విమర్శించారు, ముదిరాజ్ వర్గం శతాబ్దాలుగా కార్మికులు, కూలీలగా చిన్న వృత్తులపై ఆధారపడి ఆత్మగౌరవ జీవితం గడుపుతున్నప్పటికీ సరైన గుర్తింపు లేకపోవడం అన్యాయం అని ఆగ్రహం వ్యక్తం చేశారు . ఇక వాగ్దానాలు ఇవ్వటం కాదని అమలు చేయాలని ముదిరాజుల ఐక్యతే మన బలం అని పిలుపునిచ్చారు. సమావేశంలో పండగ సాయన్న ముదిరాజ్, కేవల్ కిషన్ ముదిరాజ్, పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ వంటి మహనీయులు అని వారు సమాజానికి చేసిన సేవలు మరువలేనివి. అలాంటి వర్గానికి హక్కులు ఇవ్వకపోవడం అన్యాయం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల, ఉపాధ్యక్షులు నీల సిద్దిరాము లు, బోనగిరి ఎల్లయ్య, గాదె బలయ్య, జక్కుల అశోక్, జనరల్ సెక్రటరీ గొనె శ్రీకాంత్, మండల కమిటీ యూత్ అధ్యక్షుడు కిరణ్ తేజ, ఉపాధ్యక్షు లు నీల రవి, జనుముల పోచయ్య, బత్తుల రాములు, కార్యవర్గ సభ్యుడు నిజ్జన మహేందర్, కన్నెబోయిన రాజు, ముదిరాజ్ సంఘ సభ్యులు మర్రి బాలకిషన్, బైండ్ల హనుమంతు, ఇసాయిపేట కాశీరాం పాల్గొన్నారు.

## నాగిరెడ్డిపేటలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ

**సూర్య, నాగిరెడ్డిపేట్**



ముహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మిలాద్ ఉన్ నబీ ఉత్సవాన్ని నాగిరెడ్డి పేట్ మండల కేంద్రంలో ముస్లీం సోదరులు శుక్రవారం భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. ముహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు నాగిరెడ్డి పేట్, గోపాల్ పేట్ మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రార్థనల అనంతరం ముస్లిం యువకులు మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లీం మత పెద్దలు, మతగురువులు, ముస్లిం నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి లో సందడి చేసిన చమ్మక్ చంద్ర

**సూర్య కామారెడ్డి టౌన్**



శుక్రవారం రోజున కామారెడ్డి పట్టణంలో ప్రముఖ బాంబే క్లాత్ షాపింగ్ మాల్ సంబంధించి నటువంటి చిల్డ్రన్ అండ్ కిడ్స్ వేర్ ప్రత్యేక షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన టువంటి "చమక్ చంద్ర " పట్టణంలో సందడిచే చేశారు, ఈ సందర్భంగా తన రాకతో అభిమానులు స్వాగతం సుస్వాగతం పలకడమే కాకుండా షాప్ యజమానులు తనను ప్రత్యేకంగా స్వాగతం పలికి శాలువ తో సత్కరించి మరియు షాపు ప్రారంభానికి చేసినటువంటి చమ్మక్ చంద్ర గారిని ప్రత్యేకంగా అభినందించడం కాకుండా కృతజ్ఞతలు తెలియజేశారు, భారీ సంఖ్యలో జన సందోహం రావడంతో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు , అభిమానుల మధ్యన చమ్మక్ చంద్ర షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో పాల్గొని అభిమానులకు విషెస్ చెప్పడం జరిగింది, ఫ్యాన్స్ సంతోషంతో సెల్ఫీలు తీసుకొని ముచ్చటపడ్డారు. ఈ కార్యక్రమంలో చమ్మక్ చంద్ర తో పాటు లాల్ సేటు, ప్రకాష్ ఈశ్వర్, దశరథ నాయక్ రామచంద్రనాయక్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్కూల్ పక్కనే బెల్ట్ షాప్ ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు

## - పట్టించుకొని ఎక్సైజ్ శాఖ అధికారులు

**సూర్య మాక్లూర్ ఐటమ్**



మండలంలోని అమ్రాద్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల పక్కనే బెల్ట్ షాప్ 30 అడుగుల దూరంలో ఉండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ స్కూల్ పక్కనే బెల్ట్ షాప్ దందాకు ఆజ్యం పోస్తూ బడి,గుడి అనే తేడా లేకుండా మద్యం అక్రమ విక్రయాలు జోరుగా సాగిస్తున్నారు. అబ్కారీ శాఖ లిక్కర్ వ్యాపారులకు కొమ్ము కాస్తూ నిబంధనలు ఉల్లంఘిస్తూ మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఈ బెల్ట్ షాప్ వలన ప్రతి రోజు మద్యం ప్రియులు మద్యం సేవించి గొడవలకు దారితీస్తూ, అలాగే మూత్రవిసర్జన స్కూలు వద్దే చేస్తుండటంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలుమార్లు విన్నవించినా ఎవరు పట్టించుకోలేదని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ అన్నారు. ఇకనైన ఎక్సైజ్




శాఖ అధికారులు స్పందించి వెంటనే స్కూల్ పక్కనే ఉన్న బెల్ట్ షాపును తొలగించాలని విద్యార్థులు,ఉపాధ్యాయులు కోరుతున్నారు.

# వర్షాలకు కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలి

**సూర్య,లింగంపేట్**



రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు ఉన్నందున గ్రామాల్లో అప్రమత్తంగా ఉంటు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని ఎంపీడీవో నరేష్ కార్యదర్శిలకు ఆదేశించారు. శుక్రవారం లింగంపేట్ మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామాల్లో కార్యదర్శులు అందుబాటులో ఉంటు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్ళ కుండ అప్రమత్తం చేయాలన్నారు. ప్రజలందరు జాగ్రత్త పడేలా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు స్పీడ్ అప్ చేయాలని,పారిశుద్ధం పనులు చేపట్టాలని సూచించారు. ఈనెల 15 నుండి ప్రారంభమయి అక్టోబర్ 2 వరకు జరిగే స్వచ్ఛతాయి సేవకు సంసిద్ధత కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మలహరి, వివిధ గ్రామాల కార్యదర్శి పాల్గొన్నారు.

# డిఫాల్ట్ మిల్లర్లపై రెవెన్యూ రికవరీ యాక్టు అమలు చెయ్యండి

## - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

సీ.ఎం.ఆర్(కస్టమ్ మిల్లింగ్ రైస్) అందించడంలో విఫలమైన డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై నిబంధనల మేరకు రెవెన్యూ రికవరీ యాక్టును అమలు పర్చాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తహసీల్దార్ లను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. డిఫాల్ట్ మిల్లర్లపై ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, వారి నుండి రావాల్సిన మొత్తం ఎంత, ఇప్పటి వరకు ఎంత రికవరీ చేశారు తదితర వివరాలను ఒక్కో డిఫాల్ట్ రైస్ మిల్ వారీగా సంబంధిత మండల తహసీల్దార్ ను అడిగి తెలుసుకున్నారు. డిఫాల్ట్ రైస్ మిల్లులతో పాటు, మిల్లర్లకు చెందిన ఆస్తులను



బ్లాక్ చేయించాలని, అవసరమైతే ఆస్తులను వేలం వేసి సీఎంఆర్ నిధులను రాబట్టే దిశగా చర్యకు తీసుకోవాలని కలెక్టర్ కరాఖం డిగా తేల్చి చెప్పారు. సీ.ఎం.ఆర్ నిధులు పూర్తి స్థాయిలో రికవరీ కావాల్సిందేనని, నిబంధనల ప్రకారం కఠిన చర్యలతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఇకనుండి తాను సీఎంఆర్ రికవరీపై ప్రతీ వారం సమీక్ష జరుపుతానని, ఎప్పటికప్పుడు ప్రగతి కనిపించాలని అన్నారు. ఈ సందర్భంగా భూభారతి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ తహసీల్దార్లను ఆదేశించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం, సభ్యుల పేర్లను చేర్చాలని కోరుతూ వచ్చే దరఖాస్తులను వెంటనే పరిశీలిస్తూ, అర్హులైన వారికి ఆమోదం తెలుపాలని అన్నారు. ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పక్కాగా విచారణ చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం శ్రీకాంత్ రెడ్డి, కలెక్టరేట్ డీ-సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు

# కార్యకర్తలు నిరుత్సాహపడవద్దు త్వరలో భారీ బహిరంగ సభ ఉంటుంది

## - మంత్రి సీతక్క

**సూర్య కామారెడ్డి టౌన్**



మంత్రి సీతక్క విలేఖరుల సమావేశంలో కామారెడ్డి పట్టణంలో 42 శాతం బీసీ డిక్లరేషన్ పై కాంగ్రెస్ కార్యకర్తలతో బీసీల అందరితో కలిసి రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున ఇచ్చిన హామీ నెరవేర్చుకున్నామని దానిని రాష్ట్రంలో చట్టం చేసి కేంద్రానికి పంపించడం జరిగింది, 42 శాతం బీసీలకు ఇచ్చినటువంటి మాట నిలబెట్టుకున్న దాన్ని అందరి మధ్యన పండగ వాతావరణంలో విజయోత్సవం సభ ను జరుపుకుందాం అనుకున్నట్టువంటి రాష్ట్ర కాంగ్రెస్, సభను 15వ తారీఖు నాడు దర్పాల్సి ఉండగా వాతావరణం అనుకూలించకపోవడంతో వర్షం కారణంగా జరగాల్సినటువంటి ప్రదేశం బురదమయం కావడంతో వాయిదా పడింది , దేనికి కార్యకర్తలు సహకరించి రేపు జరగబోయే సభ గురించిఆలోచించాలి, కానీ మీరు నిరుహుత్సాహానికి గురి కావద్దని మళ్ళీ కలుసుకుందామని త్వరలో తేదీని ప్రకటిస్తామని సీతక్క కార్యకర్తలకు భరోసనిచ్చింది.

# సేవ్ లైఫ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ,క్రాష్ ఇన్వెస్టిగేషన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించిన పోలీస్ కమిషనర్

## - రోడ్డు ప్రమాదాల నివారణ కోసం తీసుకోవలసిన తక్షణ చర్యలు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రజల రక్షణ మరియు రోడ్డు ప్రమాదాలపై సమగ్ర విచారణ కోసం, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం లో క్రాష్ ఇన్వెస్టిగేషన్ శిక్షణ కార్యక్రమంను నిర్వహించాగా ముఖ్య అతిథులుగా నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య, ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ: "రోడ్డు ప్రమాదాలపై సమగ్ర దర్యాప్తు చాలా కీలకం. ప్రతి ప్రమాదం వెనుక ఉన్న అసలైన కారణాలను వెలికితీసి, భవిష్యత్తులో అలాంటి ఘటనలు జరగకుండా చూసేందుకు ఇది ఎంతో సహాయపడుతుంది" అని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి పోలీస్ సిబ్బంది గౌరవంగా తీసుకొని, సమర్థంగా ఉపయోగించుకోవాలని



కమిషనర్ గారు సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా పోలీసులకు , సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన శిక్షణను అందించి , రోడ్డు ప్రమాదాల కారణాలను శాస్త్రీయంగా విశ్లేషించే సామర్థ్యాన్ని పెంపొందించనున్నారు. ఈ శిక్షణతో రోడ్డు భద్రత మెరుగవడం, బాధితులకు న్యాయం కలగడం మరియు భవిష్యత్తులో ప్రమాదాల నివారణకు ఉపయోగపడే సమాచారం సేకరణ సాధ్యమవుతుంది అని అన్నారు. కావున ఈ శిక్షణ సమయంలో నేర్చుకున్న ప్రతీ విషయాలను పోలీస్ స్టేషన్ లోని ప్రతీ సిబ్బంది కి తెలియజేయాలని తెలిపారు. ఈ ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంను అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అదనపు డీ.సీ.పీ (అడ్మిన్) బస్వరెడ్డి, ట్రాఫిక్ ఏ.సి.పి మస్తాన్ అలీ, ఈథర్ మేనేజర్ వర్షా నిహాంత్, సేవ్ లైఫ్ ఫౌండేషన్ ప్రతినిధులు సాహెల్ మోటో, నూర్ ఖాట్టర్ పాల్, చిరాగ్ కాటేగర్, సి.టి.సి, సర్కిల్ ఇన్స్పెక్టర్ శివరాం, మరియు అన్ని పోలీస్ స్టేషన్ SHO లు మరియు ఐ.టి కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిసాన్ నగర్ లో సాంఘిక శాస్త్రకాంప్లెక్స్ సమావేశాలను సందర్శించిన

## -మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్

**సూర్య బాల్కొండ**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిసాన్ నగర్ లో సాంఘిక శాస్త్రకాంప్లెక్స్ సమావేశాలను సందర్శించిన మండల విద్యాశాఖ అధికారి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల వృత్తిపరమైన అభివృద్ధికి, పాఠశాలల బలోపేతానికి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడానికి కాంప్లెక్స్ సమావేశాలు ఎంతో దోహదం చేస్తాయని ఈ సమావేశాల ద్వారా విద్యా విధానాలను అమలు చేయడం, పాఠ్యప్రణాళికను మెరుగుపరచడం, మరియు విద్యార్థుల నమోదును పెంచడం వంటి లక్ష్యాలను డిజిటల్ విద్యాబోధనను ఆధునిక టెక్నాలజీని వినియోగించుకొని విద్యార్థులకు పాఠాలు చెప్పాలన్నారు, సమకాలిన పరిస్థితులను ఎప్పటికప్పుడు ఆకలింపు చేసుకుంటూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని ఆయన అన్నారు ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, రాష్ట్ర రిసోర్స్ పర్సన్స్ వేల్పూర్ శ్రీనివాస్ క్యాతం నరేందర్, ఆలూర్, ఆర్మూర్, బాల్కొండ, మెండోరా, ముప్కాల్,మండలాలకు సంబంధించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మోపాల్ మండల మోటాడి రెడ్డి నూతన కార్యవర్గం

**సూర్య మోపాల్**



మోపాల్ మండల మోటాడి రెడ్డి సంక్షేమ సంఘము కార్యవర్గం ఎన్నిక లు ఏకగ్రీవముగా ఎన్నుకొన్నారు. అధ్యక్షుడి గా గుడి ప్రవీణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గా మహేష్ రెడ్డి,కోశాధికారి గా రవీందర్ రెడ్డి,ఉపాధ్యక్షులు గా నర్సారెడ్డి,ప్రశాంత్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా శ్రీనివాస్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గంగారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా గంగారెడ్డి, చిన్నారెడ్డి,సంతోష్ రెడ్డి తదితరులు ఎన్నుకొన్నారు. ఈ కార్యవర్గం రెండు సంవత్సరాలు కొనసాగుతుందని అధ్యక్ష,కార్యదర్శులు పగడంలో తెలిపారు.

# గువ్వ బుచ్చయ్య మృతి తీరని లోటు

## - వరకవి సిద్ధప్ప ట్రస్ట్ సభ్యులు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని జంగంపల్లి గ్రామానికి చెందిన గువ్వ బుచ్చయ్య రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని, సిద్ధప్ప వరకవి ట్రస్ట్ సెక్రటరీ అనంతవరం గంగాధర్ చెప్పారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ బుచ్చయ్య సిద్ధప్ప వరకవి ట్రస్ట్ నిర్వహించే ప్రతి భజన కార్యక్రమాల లో, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలలో పాల్గొనేవారని, ఆయన మృతి ట్రస్టు సభ్యులను ఎంతో కలచివేసిందని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని వేడుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిద్ధప్ప వరకవి ట్రస్ట్ ప్రోగ్రాం ఆర్గనైజింగ్ సెక్రటరీ అనంతవరం నాగరాజు, జంగంపల్లి భజన మండలి సభ్యులు ఉన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**సూర్య మాక్లూర్**




మండలంలోని ముత్యంపల్లి గ్రామంలో ఉమెన్స్ కళాశాల విద్యార్థులు చేపట్టిన ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే పచ్చదనం పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రెడ్ క్రాస్ అధ్యక్షుడు ఆంజనేయులు,ప్రోగ్రాం అధికారులు మాధవి,మమత,ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

